# భూ వినియోగం.. భౌతిక కారకాలు ఆధారం



గ్రూప్స్ ప్రత్యేకం
జాగ్రఫీ

## మృత్తికలు

**భూమి (Land) :** భూమి అత్యంత ముఖ్యమైన సహజ వనరుల్లో ఒకటి. ఇది భూ ఉపరితలంపై 30% మాత్రమే ఉంది. భూమిని వ్యవసాయం, గనులు తవ్వకం, అడవుల పెంపకం, గృహ నిర్మాణం, రోడ్లు, పరిశ్రమల స్థాపన మొదలగు అనేక రకాల ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. దీన్నే 'భూ వినియోగం' అంటారు.

- భూ వినియోగం స్థలాకృతి, నేల, వాతావరణం, ఖనిజాలు, నీటి లభ్యత వంటి భౌతిక కారకాల ద్వారా నిర్ణయిస్తారు.
- భూమిని దాని యాజమాన్యం ఆధారంగా ప్రైవేట్ భూమి, ప్రభుత్వ భూమి అని వర్గీకరిస్తారు. ప్రైవేట్ భూమి వ్యక్తుల యాజమాన్యంలో ఉంటుంది. ప్రభుత్వ భూమి ప్రజలందరి ఉమ్మడి అవసరాలకు ఉపయోగించే విధంగా ప్రభుత్వ యాజమాన్యంలో ఉంటుంది. ప్రభుత్వ భూములను 'ఉమ్మడి వనరులు' అని కూడా అంటారు.

**మృత్తికలు:** భూమి ఉపరితలంపై కప్పబడి ఉన్న సన్నటి మట్టి పొరను 'నేల' లేదా 'మృత్తిక' అంటారు.

- సేంద్రీయ పదార్థాలు, ఖనిజాలు, రూపాంతర శిలల వల్ల నేలలు ఏర్పడతాయి. ఇది శిలా శైథిల్యం అనే ప్రక్రియ ద్వారా జరుగుతుంది.

**శిలా శైథిల్యం:** వాతావరణంలోని మార్పుల వల్ల, జంతువులు, మొక్కలు, మానవ చర్యల ఫలితంగా రాళ్లు బలహీనమై పగిలిపోయి మట్టిగా మారే ప్రక్రియను శిలా శైథిల్యం అంటారు.

**మృత్తికలు ఏర్పడటానికి ప్రధాన కారణాలు:** ప్రధానంగా మాతృశిలల స్వభావం, వాతావరణం నేలలు ఏర్పడటానికి కారణం. స్థలాకృతి, సేంద్రీయ పదార్థం, నేల ఏర్పడటానికి పట్టిన సమయం అనేవి ఇతర కారణాలు.

**మాతృశిల :** మృత్తికలకు రంగు, రూపం, రసాయన లక్షణాలు, ఖనిజ పదార్థాలు మాతృశిల నుంచి వస్తాయి. ఉదా: పురాతన స్ఫటికాకార, రూపాంతర శిలల శైథిల్యం వల్ల ఎర్రమృత్తికలు ఏర్పడతాయి.

- దక్కన్ నాపరాయి ఉన్న ప్రాంతాల్లో నల్లరేగడి మృత్తికలు ఏర్పడతాయి. టెర్షరీ శిలలు ఉన్న చోట పర్వత మృత్తికలు ఏర్పడతాయి.

**భౌగోళిక స్వరూపం :** భూభాగం భౌతిక స్వరూపం అనేది అనేక రకాలుగా మృత్తికలను ప్రభావితం చేస్తుంది. అందులో ఎత్తు, వాలు, లోతు ప్రధానమైనవి. వాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో క్రమక్షయం అధికంగా ఉంటుంది. ఎత్తు ఎక్కువగా ఉన్న పశ్చిమ కనుమల ప్రాంతంలో ప్రక్షాళన ప్రక్రియ వల్ల లేటరైట్ మృత్తికలు ఏర్పడతాయి. లోతుగా ఉన్న ఉత్తర భారతదేశ భూ అభినతిలో నిక్షేపణ వల్ల ఒండ్రు మృత్తికలు ఏర్పడతాయి.

**జీవ సంబంధ కారకాలు :** మృత్తికల్లో హ్యూమస్ రేటును ప్రభావితం చేస్తాయి. హ్యూమస్ వల్ల మృత్తికలు బాగా సారవంతం అవుతాయి. దీనికి అనేక సూక్ష్మజీవులు తోడ్పడతాయి.

**శీతోష్ణస్థితి /వాతావరణం :** ఉష్ణోగ్రత, వర్షపాతం శైథిల్య రేటును, హ్యూమస్ నిర్మాణాన్ని ప్రభావితం చేస్తాయి.

- శీతోష్ణస్థితి శైథిల్యంతో పాటు జీవరాశుల మనుగడను ప్రభావితం చేస్తుంది. ఇవి మృత్తికల రకాలను కూడా ప్రభావితం చేస్తాయి.

**ఉదా :** స్ఫటికాకార గ్రానైట్ శిలలు ఉన్న రాజస్థాన్‌లో ఇసుక మృత్తికలు ఏర్పడగా అవే శిలలు గల కర్ణాటక, కేరళ ప్రాంతాల్లోని ఉష్ణమండల ఆర్ద్ర ప్రాంతాల్లో లేటరైట్ మృత్తికలు ఏర్పడ్డాయి. అధిక వర్షపాతం గల హిమాలయ సానువుల్లో ఊబి నేలలు (పీటీ నేలలు) ఏర్పడ్డాయి.

**సమయం/కాలం :** ఒక్క సెంటీమీటర్ మృత్తిక తయారుకావడానికి కొన్ని వందల సంవత్సరాల సమయం పడుతుంది.

- నేల/మృత్తిక పొర మందాన్ని కాలం నిర్ణయిస్తుంది. ఒక మీటరు మందం గల నేల ఏర్పడటానికి సుమారు 5,000-10,000 సంవత్సారాల సమయం పడుతుంది.
- వ్యవసాయానికి అనువైన లోతుగల మృత్తికలు ఏర్పడటానికి సుమారు 3,000 సంవత్సరాల సమయం పడుతుంది.

**మృత్తికా క్రమక్షయం :** భూ ఉపరితలంపై గల సారవంతమైన మట్టి కొట్టుకుపోవడాన్ని మృత్తికా క్రమక్షయం అంటారు. దేశంలో సుమారు 175 మిలియన్ హెక్టార్ల భూమి క్రమక్షయానికి గురవుతున్నది.

- క్రమక్షయం కారణంగా సాలీన భారతదేశంలో 6,000 మిలియన్ టన్నుల మృత్తికలను కోల్పోతున్నాం. సరాసరి ప్రతి హెక్టారుకు 16.4 టన్నుల మృత్తికలను కోల్పోతున్నాం.
- మృత్తికా క్రమక్షయం వల్ల సుమారు ప్రతి సంవత్సరం 30 నుంచి 50 టన్నుల పంట నష్టం జరుగుతున్నది. నదులు, జలాశయాలు ఏటా 1% నుంచి 2% తమ నీటి నిలువ సామర్థ్యం కోల్పోతున్నాయి.

**క్రమక్షయం - రకాలు**

**జల క్రమక్షయం :** వర్షం వల్ల, భూ ఉపరితలంపై నీటి ప్రవాహం వల్ల మృత్తికలు ఉపరితలం నుంచి తొలగిపోతాయి. దీన్ని జల క్రమక్షయం అంటారు.

- జల క్రమక్షయం నాలుగు రకాలు. అవి 1. పట క్రమక్షయం 2. వంక క్రమక్షయం 3. అవనాళికా క్రమక్షయం 4. రిపేరియన్ క్రమక్షయం

**పట క్రమక్షయం :** కుండపోత వర్షం వల్ల కానీ లేదా వరదల వల్ల కానీ విశాల ప్రాంతంలోని పై పొర కొట్టుకుపోవడం. దీని వల్ల సారవంతమైన మృత్తిక కొట్టుకుపోతుంది. అధిక వర్షపాత ప్రాంతాలైన శివాలిక్ కొండలు, పశ్చిమ, తూర్పు కనుమలు, అస్సాం రాష్ట్రం ద్వీపకల్పంలోని ఈశాన్య ప్రాంతాల్లో పట క్రమక్షయం సర్వసాధారణం. దేశంలో 69 మిలియన్ హెక్టార్ల ఎర్ర మృత్తికలు, నల్లరేగడి నేలల్లో 67 మిలియన్ హెక్టార్ల పట క్రమక్షయానికి గురవుతున్నాయి.

**వంక క్రమక్షయం :** పట క్రమక్షయం అలాగే కొనసాగితే మృత్తికల్లో చేతివేళ్ల ఆకారంలో అనేక గోతులు ఏర్పడతాయి. ఇటువంటి క్రమక్షయాన్ని వంక క్రమక్షయం అంటారు. బీహార్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో వంక క్రమక్షయం ఎక్కువగా జరుగుతుంది.

**అవనాళికా క్రమక్షయం :** వంక క్రమక్షయం తీవ్రస్థాయిలో జరిగి అతిపెద్దవైన, లోతైన గోతులు ఏర్పడటాన్ని అవనాళికా క్రమక్షయం అంటారు.

- చంబల్, సింధూ, యమునా, గంగా, మహి, నర్మదా నదీ పరీవాహక ప్రాంతాల్లో అవనాళికా క్రమక్షయం జరుగుతుంది. అవనాళికా క్రమక్షయం వల్ల ఏర్పడిన భూములను 'కందర భూములు' అంటారు. కందర భూములు ఎక్కువగా ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్నాయి.

**రిపేరియన్ క్రమక్షయం :** గంగానది, కోసి లాంటి నదులు గట్లను కోసివేయడాన్ని రిపేరియన్ క్రమక్షయం అంటారు. ప్రతి సంవత్సరం నదుల వల్ల 53.34 మిలియన్ హెక్టార్ల భూమి క్రమక్షయానికి గురవుతున్నది.

**పవన క్రమక్షయం :** అధిక వేగంతో నిరంతరం వీచే గాలుల వల్ల అనార్ధ ప్రాంతాల్లో, తీర ప్రాంతాల్లోనూ మృత్తికా క్రమక్షయం జరుగుతుంది. వేగంగా వీచే గాలితో పాటు నిస్సార ఇసుక రేణువులు దొర్లుతూ ఇసుక దిబ్బలుగా పోగవుతాయి. దేశంలో పవన క్రమక్షయం రాజస్థాన్, గుజరాత్, పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో జరుగుతుంది.

- శుష్క పరిస్థితులు, మృత్తికలో తేమ లేకపోవడం, పచ్చదనం లేకపోవడం వల్ల పవన క్రమక్షయం జరుగుతుంది.
- కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అంచనా ప్రకారం సుమారు 18.23 మిలియన్ హెక్టార్ల విస్తీర్ణంలో పవన క్రమక్షయం జరుగుతుంది.

**పవన క్రమక్షయ నియంత్రణ పద్ధతులు :** పవన క్రమక్షయం, రవాణా వల్ల, పరిసర ప్రాంతాల్లోని ఒండ్రు మృత్తికలు కూడా నష్టపోతున్నాయి. పవన క్రమక్షయాన్ని నియంత్రించడానికి సెంట్రల్ ఆరిడ్ జోన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వారు కొన్ని ప్రతిపాదనలు చేశారు. అవి సరైన చెట్లను, పొదలను, గడ్డిభూములను పెంచడం, కృత్రిమ అవరోధాలను నిర్మించడం మొదలైనవి.

**మృత్తికా క్రమక్షయ సంరక్షణ పద్ధతులు**

**కాంటూర్ బారియర్స్ :** భూస్వరూపపు వాలుకు అనుగుణంగా కట్టలను నిర్మించడం. దాని వల్ల నీటి ప్రవాహ వేగం తగ్గి క్రమక్షయం తగ్గుతుంది. నీలగిరి కొండల్లో ఆలుగడ్డలు సాగు చేస్తున్న ప్రాంతాల్లో ఒక హెక్టారుకు 39 అడుగుల చొప్పున సంవత్సరానికి క్రమక్షయం అవుతుంటే కాంటూరు నిర్మాణం తర్వాత 15 అడుగులకు తగ్గింది.

**మల్చింగ్ (గడ్డి కప్పడం) :** మొక్కల మధ్య గల ఖాళీ స్థలంలో సేంద్రీయ పదార్థాలతో నిండిన పొడవైన గుండ్రటి కట్టవలె ఉంటుంది. అది నేలలోని తేమను పట్టి ఉంచుతుంది.

**రాక్‌త్యాం :** కొండ పైభాగం నుంచి వచ్చే నీటి ప్రవాహ వేగాన్ని తగ్గించడానికి రాళ్లతో నిర్మిస్తారు. ఇది నష్ట తీవ్రతను తగ్గిస్తుంది.

**సోపాన వ్యవసాయం (టెర్రస్ ఫార్మింగ్) :** ఏటవాలు ప్రాంతాల్లో వెడల్పయిన మెట్టు ఆకారంలో నేలను చదును చేసి పంటలు పండిస్తారు. ఇది ఉపరితల నీటి ప్రవాహాన్ని, నేల కోరివేతను తగ్గిస్తుంది.

**అంతర పంటలు :** ఈ విధానంలో భిన్న రకాలు పంటలను ఒకేసారి వేర్వేరు వరసల్లో సాగు చేస్తారు. ఇది నీటి ప్రవాహాలకు నేల కొట్టుకుపోకుండా కాపాడుతుంది.

**షెల్టర్ బెల్ట్స్ :** కోస్తా, పొడి వాతావరణ ప్రాంతాల్లో గాలుల ఉద్ధృతిని తగ్గించి, తద్వారా నేలల సంరక్షణ కోసం మొక్కలను వరుసగా గట్లపై పెంచుతారు. ఖాళీగా ఉన్న బంజరు భూముల్లో సామాజిక అడవుల పెంపకాన్ని చేపట్టడం. పంట మార్పిడి పద్ధతులను అనుసరించడం లేదా పంట తర్వాత అదే భూమిలో గడ్డి సాగు చేయడం.

ఆంజనేయులు
ఫ్యాకల్టీ
ఏకేఆర్ స్టడీ సర్కిల్

### ప్రాక్టీస్ బిట్స్

1. **ప్రపంచ మృత్తికల దినోత్సవం**
   1. నవంబర్ 5  2. డిసెంబర్ 5
   3. ఫిబ్రవరి 12  4. ఏప్రిల్ 28
2. **భారతదేశపు ధాన్యాగారాలుగా పిలిచే మృత్తికలు?**
   1. ఒండ్రు మృత్తికలు  2. ఎర్ర మృత్తికలు
   3. నల్లరేగడి మృత్తికలు  4. ఆమ్ల నేలలు
3. **శివాలిక్ పర్వత పాదాల వద్ద విసనకర్ర ఆకారంలో నిక్షేపించిన గులకరాళ్ల క్షేత్రం?**
   1. ఖాదర్  2. బంగర్
   3. బాబర్  4. టెరాయి
4. **జతపరచండి.**
   1. బెట్స్  ఎ. పంజాబ్‌లోని ప్రాచీన ఒండ్రు నేలలు
   2. దహిమా  బి. బంగర్ నేలలో సున్నపురాతి పొడ గల నేలలు
   3. దషర్  సి. పంజాబ్‌లోని నవీన ఒండ్రు నేలలు
   4. కంకర్  డి. పంజాబ్‌లో నిస్సారమైన ఒండ్రు నేలలు
   1. 1-సి, 2-ఎ, 3-డి, 4-బి
   2. 1-ఎ, 2-సి 3-డి, 4-బి
   3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
   4. 1-సి, 2-బి, 3-ఎ, 4-డి
5. **చంబల్, సింధూ, యమున, గంగా, నర్మదా నదీ పరీవాహక ప్రాంతాల్లో జరిగే మృత్తిక క్రమక్షయం ఏ రకానికి చెందింది?**
   1. పట క్రమక్షయం
   2. అవనాళికా క్రమ క్షయం
   3. వంక క్రమక్షయం
   4. రిపేరియన్ క్రమక్షయం
6. **కింది వాటిలో సరికాని వాక్యం?**
   1. దేశంలో ప్రతి సంవత్సరం నదుల వల్ల 53:34 మిలియన్ హెక్టార్లలో క్రమక్షయానికి గురవుతున్నది
   2. దేశంలో 18:33 మిలియన్ హెక్టార్ల భూమి పవన క్రమక్షయానికి గురవుతున్నది
   3. దేశంలో ఎర్ర నేలల్లో 69 మిలియన్ హెక్టార్లు పట క్రమక్షయానికి గురవుతున్నది
   4. దేశంలో నల్లరేగడి నేలల్లో 70 మిలియన్ హెక్టార్లు పట క్రమక్షయానికి గురవుతున్నది
7. **మృత్తికల మందాన్ని ప్రభావితం చేసే కారకం?**
   1. భౌగోళిక స్వరూపం  2. మాతృశిల
   3. సమయం  4. శీతోష్ణస్థితి

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1-2 | 2-1 | 3-3 | 4-1 | 5-2 |
| 6-4 | 7-3 | | | |

### విద్య, ఉద్యోగ సమాచారం

**హెచ్‌యూఆర్‌ఎల్‌లో...**

**జార్ఖండ్ రాష్ట్రం సింద్రీలోని హిందుస్థాన్ ఉర్వరక్ అండ్ రసాయన్ లిమిటెడ్ (హెచ్‌యూఆర్‌ఎల్) కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.**

- **మొత్తం ఖాళీలు:** 212
- **పోస్టులు:** గ్రాడ్యుయేట్ ఇంజినీర్ ట్రెయినీ, డిప్లొమా ఇంజినీర్ ట్రెయినీ
- **విభాగాలు :** మెకానికల్, కెమికల్, ఎలక్ట్రికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్
- **వయోపరిమితి:** జీఈటీలకు 30 ఏళ్లు, డీఈటీలకు 27 ఏళ్లు మించకూడదు.
- **ఎంపిక:** కంప్యూటర్ ఆధారిత పరీక్ష, మెడికల్ టెస్ట్, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 21
- **వెబ్‌సైట్:** https://career.hurl.net.in

**ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సీలో..**

**ఢిల్లీలోని నేషనల్ హెల్త్ సిస్టమ్స్ రీసోర్స్ సెంటర్ (ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సీ)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ప్రకటన విడుదల చేసింది.**

- **మొత్తం ఖాళీలు:** 3
- **పోస్టులు:** లీడ్ కన్సల్టెంట్-చైల్డ్ హెల్త్ ఆర్‌సీహెచ్ డివిజన్, ఎంవోహెచ్ అండ్ ఎఫ్‌డబ్ల్యూ, ఫైనాన్షియల్ కమ్ లాజిస్టిక్ కన్సల్టెంట్-ఎన్‌పీహెచ్‌సీఈ, సీనియర్ కన్సల్టెంట్-పబ్లిక్ హెల్త్
- అర్హతలు, వయోపరిమితి, జీతభత్యాలు తదితర వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు.
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 8
- **వెబ్‌సైట్:** www.nhsrcindia.org, www.mohfw.gov.in

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

- ఉద్యమ చరిత్ర, తెలంగాణ చరిత్ర ప్రాక్టీస్ బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# పద్మపురాణోత్తర ఖండం రచించిన తెలుగు కవి ?

పోటీ పరీక్షల ప్రత్యేకం
చరిత్ర బిట్స్

## మధ్యయుగ తెలంగాణ చరిత్ర

సెప్టెంబర్ 30 తరువాయి



**26. కాకతీయుల కాలం నాటి ముఖ్య శాసనాలు అవి అందిస్తున్న కీలక విషయాలను జతపరచండి.**
ఎ. గణపతి దేవుడి దుగ్గిరాల శాసనం
1. రాచ భూముల ప్రస్తావన
బి. రుద్రదేవుడి పానగల్లు శాసనం
2. గ్రామాల సరిహద్దు వివాదం పరిష్కారం
సి. మేళ్లచెరువు శాసనం
3. కాకతీయుల కాలంనాటి పన్నుల ప్రస్తావన
డి. రెండో ప్రతాపరుద్రుడి సకలవీడు శాసనం
4. చాతుర్వర్ణ వ్యవస్థ విషయం
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-4, సి-1, డి-3
3) ఎ-3, బి-1, సి-2, డి-4
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**27. కింది శాసనాలు, వాటిని వేసిన వారిని జతపరచండి.**
ఎ. చందుపట్ల శాసనం
1. కాయస్థ జన్నిగదేవుడు
బి. మట్టెవాడ శాసనం
2. గణపతి దేవుడు
సి. శ్రీశైలం శాసనం
3. పువ్వుల ముమ్మడి
డి. నందలూరు శాసనం
4. రెండో ప్రతాపరుద్రుడు
1) ఎ-3, బి-2, సి-4, డి-1
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-2, బి-1, సి-3, డి-4
4) ఎ-1, బి-2, సి-3, డి-4

**28. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. బయ్యారం చెరువు శాసనంలో కాకతీయుల వంశావళి ఇచ్చారు
బి. కాకతీయులు మొదట రాష్ట్రకూటులకు, ఆ తరువాత కళ్యాణి చాళుక్యులకు సామంతులుగా పనిచేశారు
1) ఎ  2) బి
3) ఎ, బి  4) పైరెండూ సరైనవి కావు

**29. కాకతీయుల కాలం నాటి చెరువులు వాటిని తవ్వించిన పాలకులను జతపరచండి.**
ఎ. బయ్యారం చెరువు
1. గణపతి దేవుడు
బి. లక్నవరం  2. మైలాంబ
సి. కేసరి సముద్రం  3. బేతరాజు-2
డి. సెట్టి కెరియ  4. ప్రోలరాజు-1
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-1, సి-4, డి-3
3) ఎ-3, బి-2, సి-1, డి-4
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**30. కాకతీయుల కాలం నాటి దేవాలయ నిర్మాణాల గురించి సరైనవి గుర్తించండి.**
ఎ. కాకతీయులు త్రికూటాలయాలు, పంచకూట ఆలయాలను నిర్మించారు
బి. త్రికూటాలయాల్లో శివుడు, విష్ణువు, సూర్యుడితో పాటు వినాయకుడు, దుర్గామాతకు గర్భగుడులు ఉంటాయి
సి. పంచకూట ఆలయాల్లో శివుడు, విష్ణువు, సూర్యుడితో పాటు వినాయకుడు, దుర్గామాతకు గర్భగుడులు ఉంటాయి
డి. ఐదు మంది దేవుళ్లను పూజించే ఆచారాన్ని పంచాయతన పూజ అంటారు. దీన్ని కుమారిల భట్టు ప్రవేశపెట్టాడు
1) ఎ, బి, సి  2) ఎ, సి, డి
3) బి, సి, డి  4) పైవన్నీ సరైనవే

**31. ప్రాచీన కవులు వారి బిరుదులను జతపరచండి.**
ఎ. నన్నె చోడుడు  1. దేశికవితాబ్రహ్మ
బి. పాల్కురికి సోమనాథుడు
2. సంస్కృతాంధ్ర పితామహుడు
సి. శివదేవయ్య  3. కవిరాజ శిఖామణి
డి. తిక్కన  4. ఉభయ కవిమిత్ర
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-3, సి-4, డి-1
3) ఎ-3, బి-1, సి-2, డి-4
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**32. రామప్ప దేవాలయం గురించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. ములుగు జిల్లా పాలంపేట గ్రామంలో 1213లో రేచర్ల రుద్రుడు ఈ ఆలయాన్ని నిర్మించాడు
బి. ఈ ఆలయ నిర్మాణంలో పాల్గొన్న శిల్పి పేరుమీద రామప్ప దేవాలయంగా ప్రసిద్ధి చెందింది
సి. ఆలయ గోడలపై పేరిణి శివతాండవం, చిందు, కోలాటం మొదలైన నాట్య రీతుల శిల్పాలున్నాయి
డి. సంగీత స్వరాలు పలికే శిలలు, నీటిపై తేలియాడే ఇటుకలు ఈ ఆలయం ప్రత్యేకత
1) ఎ, బి, సి  2) ఎ, సి, డి
3) బి, సి, డి  4) పైవన్నీ సరైనవే

**33. కింది కవులు, వారి రచనలను సరిగ్గా జతపరచండి.**
ఎ. రావిపాటి త్రిపురాంతకుడు
1. కుమార సంభవం
బి. మంచన  2. మదన విజయం
సి. నన్నె చోడుడు  3. శివయోగసారం
డి. కొలను గణపతి
4. కేయూర బాహుచరిత్ర
1) ఎ-2, బి-4, సి-1, డి-3
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-1, సి-2, డి-4
4) ఎ-1, బి-2, సి-3, డి-4

**34. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. కాకతీయుల వంశ మూలపురుషుడు వెన్న భూపతి శూద్రుడని బయ్యారం చెరువు శాసనంలో ఉంది
బి. దండి తాను రాసిన దశకుమార చరిత్రను గణపతి దేవుడికి అంకితం ఇచ్చాడు
1) ఎ  2) బి
3) ఎ, బి  4) ఎ, బి కావు

**35. కాకతీయుల కాలం నాటి శాసనాలు వాటిని వేసిన వ్యక్తులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.**
ఎ. రామకృష్ణాపురం శాసనం
1. రుద్రదేవుడు
బి. త్రిపురాంతక శాసనం
2. రుద్రమదేవి
సి. శనిగరం శాసనం
3. రేచర్ల రుద్రుడు
డి. చింతలూరు శాసనం
4. రెండోప్రోల రాజు
1) ఎ-4, బి-3, సి-2, డి-1
2) ఎ-3, బి-1, సి-4, డి-2
3) ఎ-2, బి-3, సి-1, డి-4
4) ఎ-1, బి-2, సి-3, డి-4

**36. కాకతీయుల వేయి స్తంభాల గుడి గురించి సరైనవి గుర్తించండి.**
ఎ. దీన్ని రుద్రదేవుడు 1163వ సంవత్సరంలో నిర్మించాడు
బి. వేయి స్తంభాల గుడి శాసనాన్ని అచితేంద్రుడు లిఖించాడు
సి. రుద్రదేవుడు ఈ ఆలయ నిర్వహణ కోసం మధ్యచెరువు గ్రామాన్ని దానంగా ఇచ్చాడు
డి. ఇది హనుమకొండలో నిర్మించిన త్రికూటాలయం
1) ఎ, బి, సి  2) ఎ, సి, డి
3) బి, సి, డి  4) పైవన్నీ సరైనవే

**37. ప్రముఖ తెలుగు కవి మడికి సింగన రచన కానిదాన్ని గుర్తించండి.**
ఎ. నీతిశాస్త్ర ముక్తావళి
బి. పద్మపురాణోత్తర ఖండం
సి. జ్ఞానవశిష్ట రామాయణం
డి. సకలనీతి సమ్మతం
1) బి, డి  2) ఎ, బి
3) ఎ  4) డి

**38. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. పద్మనాయకుల వంశ మూల - పురుషుడు చెవిరెడ్డి
బి. వీరి రాజధాని మొదట ఆమనగల్లు, ఆ తర్వాత రాచకొండ
1) ఎ  2) బి
3) ఎ, బి  4) ఎ, బి సరికాదు

**39. అనపోతా నాయకుడు వేసిన ఐనవోలు శాసనం రచయిత అయిన నాగనాథుడి రచనల్లో లేనిదాన్ని గుర్తించండి.**
ఎ. అనపోతా నాటకీయం
బి. శివ పురాణం
సి. మదన విలాసం
డి. విష్ణు పురాణం
1) ఎ  2) బి
3) సి  4) సి, డి

**40. కింది వాటిలో ఎర్రన రచనలను గుర్తించండి.**
ఎ. నారాయణ శతకం
బి. నృసింహపురాణం
సి. ఉత్తర హరివంశం
డి. అరణ్యపర్వం
1) ఎ, బి, సి  2) బి, సి, డి
3) ఎ, సి  4) పైవన్నీ

**41. సారంగధరుని సంగీత రత్నాకరం అనే గ్రంథానికి 'సంగీత సుధాకరం' అనే పేరుతో వ్యాఖ్యానం రచించింది?**
1) రెండో సింగభూపాలుడు
2) మొదటి సింగభూపాలుడు
3) కూమారగిరి
4) కాటయ వేమారెడ్డి

**42. తెలుగులో మొదటి విజ్ఞాన సర్వస్వంగా పేరుగాంచిన సింహాసన ద్వాత్రింశికను రచించిన కొరవి గోపరాజు ఎవరి ఆస్థాన కవి?**
1) రాణా మాదానాయకుడు
2) రాజకీర్తి వర్మ  3) అభినవచంద్ర
4) రాణామల్లు

**43. బహమనీల వాస్తు శిల్పకళకు సంబంధించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. బీదర్‌లో గవాన్ నిర్మించిన మూడు అంతస్తుల మదర్సా ఎంతో ప్రాముఖ్యత చెందింది
బి. వీరి కట్టడాలకు ఇరాన్ నుంచి దిగుమతి చేసుకున్న రంగుల టైల్స్‌ను వాడారు
సి. గుల్బర్గాలో నిర్మించిన జామామసీదుపై స్పానిష్ వాస్తు శిల్పకళ ప్రభావం ఉంది
డి. బీదర్‌లోని మహమ్మద్‌షా సమాధి నిర్మాణంలో హిందూ శిల్పకళ ప్రభావం ఉంది
1) ఎ, బి, సి  2) ఎ, సి, డి
3) బి, సి, డి  4) పైవన్నీ సరైనవే

**44. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద గుమ్మటాన్ని కలిగిన మహమ్మద్ ఆదిల్‌షా సమాధి గోల్ గుంబజ్ ఏ ప్రాంతంలో ఉంది?**
1) బీజాపూర్  2) బీదర్
3) బీరార్  4) గుల్బర్గా

**45. బహమనీ రాజ్యం నుంచి స్వాతంత్ర్యం ప్రకటించుకున్న రాజవంశాలు, వారి రాజ్యాలను జతపరచండి.**
ఎ. నిజాం షాహి  1. బీజాపూర్
బి. ఇమాద్ షాహి  2. బీరార్
సి. బరీద్‌షాహి  3. అహ్మద్ నగర్
డి. ఆదిల్ షాహి  4. బీదర్
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-2, సి-4, డి-1
3) ఎ-2, బి-3, సి-1, డి-4
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**46. బహమనీ అధికార గణానికి సంబంధించి సరికాని జతను గుర్తించండి.**
1) బార్బక్ - ఫిరంగి దళాధిపతి
2) సర్ జందర్ - అంగరక్షకుడు
3) అమీర్ జుమ్లా - ఆర్థిక మంత్రి
4) వకీల్ - ప్రధానమంత్రి

**47. బహమనీ పాలనలో అఫాఖీ వర్గానికి చెందిన వారు?**
1) ఇరాన్ నుంచి వచ్చిన షియా మతస్థులు
2) ఇరాన్ నుంచి వచ్చిన సున్నీ మతస్థులు
3) మధ్య ఆసియా నుంచి వచ్చిన షియా మతస్థులు
4) మధ్య ఆసియా నుంచి వచ్చిన సున్నీ మతస్థులు

**48. కింది వాటిలో బహమనీ సుల్తాన్‌లు కుతుబ్‌షా వంశ స్థాపకుడైన కులీకి ఇచ్చిన బిరుదు?**
1) నిజాం ఉల్ ముల్క్
2) కుతుబ్ ఉల్ ముల్క్
3) తానీషా  4) కుతుబ్ షా

**49. కుతుబ్ షాహీల పాలనకు సంబంధించి కింది అధికారులను వారి హోదాలను జతపరచండి.**
ఎ. ఫౌజ్‌దార్  1. గ్రామాధికారి
బి. సర్ సిమ్త్  2. తరఫ్ పాలకుడు
సి. ముఖద్దం  3. గ్రామ అకౌంటెంట్
డి. కులకర్ణి  4. సర్కార్ పాలకుడు
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-2, సి-1, డి-3
3) ఎ-3, బి-4, సి-2, డి-1
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**50. కుతుబ్ షాహీల కాలంలో పార్శీ భాషలో రచనలు చేసిన వారు, వారి రచనలను జతపరచండి.**
ఎ. హకీం తకీ ఉద్దీన్
1. నసబ్ నామ కుతుబ్ షాహీ
బి. హుస్సేన్ బిన్ అల్ పుర్సీ
2. ఇఖ్తియానత్ కుతుబ్ షాహీ
సి. మీర్ మోమిన్ అస్రాబాదీ
3. నిజనతుల్ తబాయ్ కుతుబ్ షాహీ
డి. మీర్ మోమిన్ యాజ్
4. రిసాలమిక్దరియా
1) ఎ-4, బి-3, సి-2, డి-1
2) ఎ-2, బి-3, సి-1, డి-4
3) ఎ-3, బి-1, సి-4, డి-2
4) ఎ-1, బి-2, సి-3, డి-4

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 26.2 | 27.1 | 28.3 | 29.2 | 30.4 |
| 31.3 | 32.4 | 33.1 | 34.3 | 35.2 |
| 36.4 | 37.3 | 38.3 | 39.2 | 40.2 |
| 41.1 | 42.4 | 43.4 | 44.1 | 45.2 |
| 46.1 | 47.1 | 48.2 | 49.2 | 50.3 |

డా.మంతెన రవికుమార్
విషయనిపుణులు
ఆలూర్, నిజామాబాద్

